క్లుప్తంగా

సన్మానం



సంగెం : సీఐడీ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎ.నరేష్‌కుమార్‌ను మండలంలోని పల్లారుగూడ ఎంపీటీసీ గుగులోత్ వీరమ్మ దంపతులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలు నాటి రక్షించాలి



నర్సంపేట రూరల్ : ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా బాధ్యతతో రెండు మొక్కల చొప్పున నాటి సంరక్షించాలని శివాని స్కూల్ వ్యవస్థాపకుడు మోతె సమ్మిరెడ్డి, డైరెక్టర్ కంభంపాటి ప్రతాప్ అన్నారు. శుక్రవారం నర్సంపేట మండలంలోని మహేశ్వరం శివాని పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ మొల్గూరి సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నియామకం



నెక్కొండ : మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన సముద్రాల కనకయ్య బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. ఏఐసీసీ సభ్యుడు దొంతి మాధవరెడ్డికి ఆదేశాల మేరకు శుక్రవారం నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి నుంచి కనకయ్య నియామక పత్రం అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని కనకయ్య పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కనకయ్యను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థిక చేయూత




సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన రాయగిరి మొగిలయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా ఏకశిల పురుషుల పొదుపు సంఘం నుంచి ఆయనకు రావాల్సిన బీమా, పొదుపులు కలిపి రూ. 87, 691లను మృతుని భార్య లక్ష్మికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో చిర్ర మొగిలి కాగితాల జగన్నాధచారి, డైరెక్టర్లు, తదిరులు ఉన్నారు.

విజయవంతం చేయాలి



నర్సంపేట : నర్సంపేటలో ఈనెల 27వ తేదీన జరిగే ప్రజా గాయకుడు గద్దర్, జహీర్ అలీఖాన్‌ల యాది సభకు విద్యార్థులు భారీగా తరలి రావాలని ఐక్య వేదిక కన్వీనర్ జనగాం కుమారస్వామి, కో కన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌లు కోరారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం విద్యార్థి సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నిస్వార్థ త్యాగాలతో కూడుకున్న దశ అని, విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనతో సామాజిక స్పృహ కలిగి ఉండి సమాజాన్ని చైతన్య పర్చడంలో ముందుండాలన్నారు. ఈ సమావేశంలో కో కన్వీనర్లు గుంటి వీరప్రకాశ్, అక్కపెల్లి రమేష్, హన్మకొండ శ్రీధర్, అందె రవి, కోడం సారంగం, విద్యార్థి సంఘం నాయకులు దిడ్డి పార్థసారధి, బొట్ల నరేష్, అలువాల నరేష్, పైసా గణేష్, గుర్రం అజయ్, పాముట్ల వర్ధన్, మార్త నాగరాజు, మచ్చల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

మాధవరెడ్డి జన్మదిన వేడుకలు



నర్సంపేట/ పర్వతగిరి/ నల్లబెల్లి/ చెన్నారావుపేట / నెక్కొండ : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని మాధవరెడ్డి నివాసంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ డీసీపీ నాగరాజు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పోరాట యోధుడు పాపన్న



దుగ్గొండి: లక్ష్మీపురంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో గీత కార్మికులు



సంగెం: పల్లారుగూడలో నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



నర్సంపేట: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దొరల అరాచకాలు, మొగల్ దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు, బహుజనుల రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కొనియాడారు. ఈ మేరకు శుక్రవారం జిల్లావ్యాప్తంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పాపన్న జీవిత చరిత్ర నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో గౌడ సంఘం, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



చెన్నారావుపేటలో..



సంగెంలో..



వర్ధన్నపేటలో..



నెక్కొండలో..



నర్సంపేట రూరల్: లక్నెపల్లిలో



రాయపర్తిలో..

ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీలు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న కె.యాకయ్య

నర్సంపేట/నర్సంపేట రూరల్ : ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీలు చేపట్టాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు డీటీఎఫ్ సభ్యత్వం, రాష్ట్ర మహాసభల సందర్భంగా శుక్రవారం నర్సంపేట పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ఐదేళ్లుగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో సర్వీస్ పరంగా నష్టపోతున్నారన్నారు. ఉపాధ్యాయుల బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే మంజూరు చేయాలన్నారు. పీఆర్సీ కమిటీ నియమించి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో స్కావెంజర్‌ల నియామకాలు చేపట్టి పాఠశాల పరిశుభ్రతకు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దార్ల రవీందర్, జిల్లా కార్యదర్శి కునమల్ల కొమ్మాలు, మండల అధ్యక్షుడు సర్దార్, ప్రధాన కార్యదర్శి పి.రవి, నాగేశ్వర్, నరేందర్, రఘుపతిరెడ్డి, వాణి, అరుణ, లక్ష్మయ్య, వెంకటస్వామి, కిషన్, శోభన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకా వేయించాలి



పర్వతగిరి : పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఏడీ డాక్టర్ ప్రకాశ్, పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ సూచించారు. వడ్లకొండ గ్రామంలో పశు సంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, అమరావతి, గోపాలమిత్రలు రఘువీర్, వెంకన్న, ఉపేందర్, కుమార్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

శాయంపేట : మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెంబర్తి చంద్రమౌళి, సత్యనారాయణ(చంటి)లు ఇటీవల మృతి చెందగా వారి జ్ఞాపకార్థం గ్రామ యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరకాలలోని సీహెచ్‌సీ బ్లడ్ బ్యాంక్ వారు గ్రామంలోని యూపీఎస్‌లో డాక్టర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేయగా గ్రామంలోని యువకులందరు రక్తదానం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామానికి చెందిన బరిగెల సుదర్శన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రక్తదానం చేయడంవల్ల మన శరీరంలో ఉన్న రక్తశాతం పెరుగుతుందని తెలిపారు.

విశ్వరూప సభకు తరలిరావాలి



గీసుకొండలో మాట్లాడుతున్న మంద రాజు



దుగ్గొండి: సమావేశంలో మాట్లాడుతున్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ

గీసుకొండ : మంద కృష్ణమాదిగ పిలుపుమేరకు త్వరలో హైదరాబాద్‌లో తలపెట్టిన విశ్వరూప సభకు మాదిగలు, ఉపకులాల వారు అధిక సంఖ్యలో తరలిరావాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు అన్నారు. శుక్రవారం గీసుకొండలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి విశ్వరూప సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కన్వీనర్ ఇనుముల పూర్ణయ్య, జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, యువసేన జిల్లా మాజీ అధ్యక్షుడు చాతల్ల రమేశ్, నాయకులు చిన్నపెల్లి రవి, ఇనుముల ప్రభాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓడితే రేవంత్ ఉంటారా..: ప్రణయ్‌దీప్‌మాదిగ

దుగ్గొండి : ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణమాదిగ గాంధీ భవన్‌లో వినతిపత్రం ఇస్తే కనీస పట్టింపు లేని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ఓడితే పార్టీలో ఉంటారా అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ ప్రశ్నించారు. ఒంటిపై జెండాలు మార్చడం రేవంత్‌రెడ్డికి చాలా తేలిక అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినతిపత్రం ఇస్తే కనీస సమాధానం ఇవ్వలేని వ్యక్తులు ఎమ్మార్పీఎస్ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తారా అని మండిపడ్డారు. తాము ఎంతో మంది రెడ్డిలను చూశామని రేవంత్‌రెడ్డి లాంటి వ్యక్తులను చూడలేదన్నారు. రెడ్డిల చేతిలోనే అధికారం, భూములు ఉండాలని రేవంత్‌రెడ్డి అంటున్నారని ఆయన అన్నారు. సమావేశంలో కొలగాని రవి, నల్లబెల్లి బన్నీ, పవన్, నరేష్, అరుణ్, రవి, మహేష్, దత్తు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ మృతికి సంతాపం



మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : నర్సంపేట మున్సిపల్ తొలి వైస్ చైర్‌పర్సన్ మునిగాల పద్మ(52) గుండెపోటుతో అమెరికాలో ఈనెల 12న మృతి చెందారు. కాగా మృతదేహాన్ని అమెరికా నుంచి శుక్రవారం నర్సంపేటకు తరలించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు. అలాగే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు వెంకట్‌రెడ్డిని పరామర్శించి సంతాపం తెలిపారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ రవికుమార్

నర్సంపేట రూరల్ : ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట టౌన్ సీఐ సుంకరి రవికుమార్ పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీంతో ప్రజల అకౌంట్లలో డబ్బులు మాయమైపోతున్నాయని, ఎవరైనా లింక్‌లు పంపించి క్లిక్ చేయమని చెబితే అలా చేయకూడదని, లక్షలు, కోట్లు రూపాయలంటూ మాయమాటలు చెబుతూ లింక్‌లు పంపించి అకౌంట్‌లలో డబ్బును కాజేస్తున్నారన్నారు. అదే విధంగా ఎవరైనా మీ ఆధార్, అకౌంట్, ఏటీఎం తదితర వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు. ఏదైనా అకౌంట్‌కు సంబంధించి సమస్యలు ఉంటే నేరుగా బ్యాంక్‌కు వెళ్లి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా సోషల్‌మీడియాలో వ్యక్తులను టార్గెట్ చేస్తూ, వాళ్లను కించపరుస్తూ పోస్టులు పెట్టకూడదని, ఒకవేళ రెచ్చగొట్టే పోస్టులు పెడితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చరణ్‌రాజ్, రాజ్, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

యువతకు అండగా కాంగ్రెస్



చెన్నారావుపేటలో..



దుగ్గొండి: గడప గడపకు ప్రచారం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట : రాష్ట్రంలో యువతకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తోందని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర సతీష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు యువజన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్‌కుమార్, లక్క విజేందర్, పిట్టల విజయ్, అశోక్, రవికుమార్, మంద విజయ్, చందర్, రాజు, బాలు, స్వామి, దేవేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్ పాలనలో కార్పొరేషన్లు నిర్వీర్యం

దుగ్గొండి : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే కార్పొరేషన్లను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు అన్నారు. మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, వేముల ఇంద్రదేవ్, తుమ్మలపెల్లి సందీప్, నరిగె ప్రవీణ్‌కుమార్, కొత్తకొండ రవివర్మ, గోర్కటి నవీన్‌కుమార్, పాదిల నరేష్, అమ్మరోహిత్, కోరె రాజేష్, శ్రీకాంత్, ప్రణయ్, ఆనందం, అజిత్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నర్సంపేట : రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తోందని, మూడేళ్లుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను చెల్లించడం లేదని పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్ అన్నారు. ఈ మేరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.5,500కోట్ల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్, డిగ్రీ కళాశాలలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. రవి, విజయ్, బాలకృష్ణ, దిలీప్, శివాజీ, వివేక్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్



మాట్లాడుతున్న నమిండ్ల శ్రీనివాస్

వర్ధన్నపేట : నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగాయని వాటికి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లను దండుకుని గద్దెనెక్కగానే వాటిని తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లను అందచేసి పేద ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తామని తొమ్మిదేళ్లుగా ప్రజలకు మాయ మాటలు చెపుతూ పబ్బం గడుపుకున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.ఇంజనీరింగ్ అధికారులు సైతం అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు తలొగ్గి వారి చెప్పినట్లే నడుచుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎండీ అప్సర్, సమ్మెట సుధీర్, చిదురాల కుమారస్వామి, సమ్మెట రాంబాబు, ఆరెల్లి ప్రభాకర్, దొమ్మెట మల్లికార్జున్, మసూద్, బంగారు సదానందం, మంజూర్, బచ్చు గంగాధర్ రావు, కొండేటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సత్కారం



శివరంజనిని సత్కరిస్తున్న బాధ్యులు

పర్వతగిరి : రాబోయే రోజుల్లో 'కోడింగ్ విద్య' చాలా ప్రభావితం చేస్తోందని మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ ఆర్.సమ్మయ్య, ఎస్సై వీరభద్రరావు తెలిపారు. ఈ మేరకు కోడింగ్ స్కూల్స్‌కు ఇటీవల జరిగిన ఎంపికలో సీటు సాధించిన మండలంలోని ముంజాలకుంట తండాకు చెందిన పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ విద్యార్థిని బానోత్ శివరంజనిని హ్యూమన్ రైట్స్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబం నుండి ఆ స్థాయి విద్యను అభ్యసించడం, రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎంపిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కోడింగ్ స్కూల్‌కి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. పర్వతగిరి కాంప్లెక్స్ హెచ్ఎం ఎం డి.జలీల్, ఏనుగల్ కాంప్లెక్స్ హెచ్ఎం హైమావతి, గోపనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగమూర్తి, పర్వతగిరి హ్యూమన్ రైట్స్ కమిటీ ఇన్‌చార్జ్ గారె జయరాజ్, కమిటీ సభ్యులు చిన్నపల్లి రాజు, వంగాల దినేష్, ప్రణీత్, భార్గవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'కేసీఆర్ మాటలకు మోసపోవద్దు'



నర్సంపేట: పట్టణంలోని వరంగల్ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు



గీసుకొండ : బీజేపీ నాయకులతో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

నర్సంపేట : రాష్ట్ర ప్రజలు కేసీఆర్ మాయ మాటలకు మోసపోవద్దని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని వరంగల్ చౌరస్తాలో బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్లపై చిత్తశుద్ధి లేదని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేదలకు నిర్మించి ఇస్తామన్న డబుల్ బెడ్రూం ఇళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, గటిక అజయ్, మహిళా మోర్చా అధికార ప్రతినిధి చిలువేరు రజనిభారతి, బీజేవైఎం నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్‌గౌడ్, అంబాల రాంగోపాల్, వేణుగోపాల్, పెంచాల సతీష్, తోపుట రమేష్, శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి రాజు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, కూనమల్ల పృథ్వీ, గుంటి వీరప్రకాశ్, విజయరాణి, సామల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ రాస్తారోకో

గీసుకొండ : రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో హామీలను నెరవేర్చనందుకు నిరసనగా మండలంలోని కొనాయమాకుల వద్ద వరంగల్-నర్సంపేట రహదారిపై బీజేపీ నాయకులు శుక్రవారం రాస్తారోకో చేపట్టి, ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేశారు. రాస్తారోకోతో భారీ సంఖ్యలో వాహనాలు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గీసుకొండ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ పోలీసులు రాస్తారోకో విరమించాలని కోరగా బీజేపీ నాయకులు వినకుండా నిరసన తెలుపుతుండటంతో వారిని అక్కడి నుంచి బలవంతంగా తొలగించారు. బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జ నారాయణరావు, నాయకులు కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, కైరిక రవికుమార్, మండల అధ్యక్షుడు జాన్ విక్రం, ముల్క ప్రసాద్ గోదాసి అశ్విని, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, ఆరకట్ల ప్రవీణ్, బూర్గుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే 'గృహలక్ష్మి'

శాయంపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసమే గృహలక్ష్మి పథకాన్ని తీసుకు వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని వాటిని డబ్బా ఇళ్లతో పోల్చి అవహేళన చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్న శాయంపేట మండలంలో నిరుపేదలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించకపోవడం సిగ్గుచేటన్నారు. పేదల అభ్యున్నతి కోసమే పార్టీ మారానని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి శాయంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో శిలాఫలకాలు వేసి నాలుగేళ్లయినా పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. సర్వేల పేరుతో కాలయాపన చేసి ప్రజలను మభ్యపెట్టి రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసం తప్ప గృహలక్ష్మి పథకం వల్ల ఇల్లు లేని నిరుపేదలకు కలిగే ప్రయోజనం ఏమిలేదని తెలిపారు.